సంపుటి - 7 ఫిబ్రవరి - 2024 సంచిక - 06

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం............................................3

దేవుని ధరికి చేరుకొనుడు .......................................5

నన్నేల చేయి విడిచితివి? ........................................7

పునీత స్మిర్నాపొలికార్పు ........................................9

బైబిల్ దర్శనం..................................................13

శుభవచనం బైబిల్ క్విజ్.......................................15

ఇంద్రధనుస్సు..................................................17

ఏంజెల్స్ కార్నర్...............................................18

యువ స్పందన ..................................................19


బైబిల్ దృశ్యమాలిక...........................................21


శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు...........................23














**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**

**సంపాదక వర్గం**

ఫాదర్ సిజో    ఫాదర్ ఎబిన్

Mr. M. సత్యం    సిస్టర్ క్రిస్టీన CMC

Mrs. K. శ్రీలత    Mr. J. లూర్థు స్వామి



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
**మంచిర్యాల - 504 208**
**మంచిర్యాల జిల్లా**
**తెలంగాణ**

**Cell: 09398764408**

**Email ID - jeevaswarammagazineadb@gmail.com**

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

**"మీ పాపములను విడనాడి ప్రభువు**

**నొద్దకు రండు. ఆయన యెదుట ప్రార్థన చేసి**

**మీ దోషములను తొలగించుకొనుడు.**

**పాపక్రియల నుండి వైదొలగి మహోన్నతుని**

**వద్దకు మరలిరండు. దుష్టత్వమును పూర్తిగా**

**విడనాడుడు" (సీరా 17,25-26)**

*Congratulations*

**Bible Quiz**

**2023 శుభవచనం**
**బైబిల్ క్విజ్ విజేతలు**

మొదటి బహుమతి - ఎమ్. తెరిస్సా, బెల్లంపల్లి
రెండవ బహుమతి - కె. రాజు, బెల్లంపల్లి
మూడవ బహుమతి - డి. నిశ్చల, బెల్లంపల్లి

బహుమతి ప్రధాన తేది తరువాత తెలియజేయబడుతుంది

# తండ్రి గారి సందేశం....



## యదార్థమైన విశ్వాసం, ఉపవాసం ఇతరుల మేలు కోరుతుంది

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

మనం తపస్సు కాలంలోకి ప్రవేశించ బోతున్నాము. ఈ తపస్సు కాలానికి రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. మొదటిది, మన మేత్రాసన రజత జూబిలి సంవత్సరంలో పాటించే తపస్సు కాలం. రెండవది, యేసు ప్రభు మానవునిగా జన్మించి 2025 జూబిలి సంవత్సరానికి సిద్ధపాటుగా పరిశుద్ధ తండ్రి ఫ్రాన్సిసు పాపు గారు ఈ సంవత్సరాన్ని "ప్రార్థన సంవత్సరం"గా ప్రకటించిన సందర్భంగా పాటించే తపస్సు కాలం. దేవుని వద్దకు తిరిగి రావడానికి ఈ కాలం మనందరికి తోడ్పడాలని మీకందరి కొరను నేను ప్రార్థిస్తున్నాను.

ఈ పవిత్ర కాలంలో ప్రత్యేక ప్రార్థనలతో, ఉపవాసాలతో యేసు క్రీస్తు శ్రమలు, మరణం మరియు పునరుత్థానంలో పాలుపంచుకుని మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేయటానికి ప్రయత్నిస్తాము. ఈ కాలంలో భోజనాన్ని లేదా కొన్ని ఆహార పదార్థాలను మానివేయడాన్ని ఈ కాలంలో పాటిస్తాము. కొంత మంది దీక్ష తీసుకుని కఠినమైన జీవిత విధానాన్ని అవలంబిస్తారు. అవన్నీ మంచి సంప్రదాయాలే. కాని మనం చేసే ఉపవాసం దేవునికి ఇష్టమైనదిగా ఉండాలి. యదార్థమైన ఉపవాసం దేవుని చిత్తం ప్రకారం జీవించడం.

దేవునికి ఇష్టమైన ఉపవాసం గురించి యెషయా గ్రంథంలో మనం చూస్తున్నాము. "నేను ఇష్టపడు ఉపవాసమిది; మీరు అన్యాయపు బంధములను విప్పుడు. ఇతరుల మెడ మీది కెత్తిన కాడిని తొలగింపుడు. పీడితులను విడిపింపుడు. వారిని ఎట్టి బాధలకు గురి చేయకుడు. మీ భోజనమును ఆకలిగొనిన వారికి వడ్డింపుడు. ఇల్లు వాకిలి లేని వారికి ఆశ్రయమిందు, బట్టలు లేని వారికి దుస్తులిందు. మీ బంధువులకు సహాయము నిరాకరింపకుడు. అప్పుడు నా కృప ప్రాత:కాలమున సూర్యుని వలె మీపై ప్రకాశించును. మీ గాయములు త్వరగా మానును. మీ పుణ్యము మీకు ముందుగా నడచును. నా సాన్నిధ్యము మీ వెనువెంట వచ్చును." (యెషయా 58:8) అని దేవుడు అంటున్నాడు. ఉపవాస కాలంలో భోజనం మానివేయడం కంటే ముఖ్యమైనది – ఇతరులకు సహాయం చేయడం. అలా చేస్తే దేవుని కృప ఎల్లప్పుడు మనతో ఉంటుంది అని పవిత్ర గ్రంథం తెలియజేస్తుంది.

ఆకలిగొనిన వారికి భోజనము పెట్టాలి (58,10) బాధితులను ఆదుకోవాలి, అన్యాయపు బంధములను విప్పి, పీడితులను ఎట్టి బాధలకు గురికాకుండా విడిపించాలి (58,6) అని దేవుడు గుర్తు

చేస్తున్నాడు. భోజనము లేని వారికి ఆహారము, ఇల్లు లేని వారికి ఆశ్రయము, బట్టలు లేని వారికి దుస్తులను ఇవ్వడము మరియు ఇతరులకు సహాయం నిరాకరింపకుండా ఉండుటమే (58,7) సరియైన ఉపవాసం. అప్పుడు మనము చేసే ఉపవాసానికి, తీసుకునే దీక్షలకు సరియైన అర్థం ఉంటుంది.

తపస్సు కాలంలో మనం చేసే పుణ్య క్రియల ముఖ్య ఉద్దేశం - హృదయ పరివర్తన చెంది దేవుని వద్దకు తిరిగి రావడం. కాబట్టి, మన చేసే పుణ్య క్రియలు కేవలం బాహ్యమైనవి కాకుండా మన హృదయాలను శుద్ధి చేసేవిగా ఉండాలి.

“మీ బట్టలు చించుకొనుట చాలదు. మీ గుండెలను ముక్కలు చేసికొనుడు. మీరు ప్రభువు చెంతకు తిరిగి రండు. అతడు కరుణామయుడు; దయాపరుడు; సులభముగా కోపపడువాడు కాదు; అనంతమైన ప్రేమకలవాడు. తాను నిశ్చయించుకొన్నట్లు శిక్షింపక మన్నించి వదలివేయువాడు” (యోవేలు 2, 13) అని యోవేలు ప్రవక్త పలుకుతున్నాడు. కాబట్టి తపస్సు కాలంలో పాటించే పుణ్య క్రియలు మన హృదయ పరివర్తనకు తోడ్పడాలి. హృదయాన్ని మార్చనటువంటి ఉపవాసం యదార్థమైన ఉపవాసం కాదు. మారు మనస్సు పొందిన హృదయం దేవునికి ప్రీతికరమైనది. “దేవా! నేనర్పించు బలి పశ్చాత్తాప పూరితమైన హృదయమే. విరిగి నలిగినట్టి వినయాన్వితమైన హృదయమును నీవు అనాదరము చేయవు” (కీర్తన 51,17) అని కీర్తనకారుడు పాడుతున్నాడు.

యదార్థంగా, మన జీవితంలో మార్పు రావాలంటే మన విశ్వాసం సజీవంగా ఉండాలి. విశ్వాసం సజీవంగా ఉండాలంటే దానిని మన క్రియల ద్వారా మనం రుజువు చేయాలి. ఈ సత్యాన్ని పునీత యాకోబు గారు నేర్పిస్తున్నారు. “ఆత్మ లేని శరీరము నిర్జీవమైనట్లే, చేతలు లేని విశ్వాసము నిర్జీవమే.” (యాకోబు 2, 26) దేవుని మీద, సోదరుల మీద మనకు గల ప్రేమను మనం మన చేతల ద్వారా నిరూపించాలి. “బిడ్డలారా! మన ప్రేమ కేవలము మాటలు, సంభాషణలు మాత్రమే కాదు. అవి చేతలలో నిరూపింపబడు యదార్థ ప్రేమ కావలెను.” (1 యోహాను 3,18) అని యోహాను గారు అంటున్నారు.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం**
**మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి
**బిషప్ ప్రిన్స్ అంతోని**
ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు



# హృదయములను శుద్ధమొనర్చుకొనుడు - దేవుని దరికి చేరుకోనుడు

1. "దుష్టులు దేవుని రాజ్యము పొందరని మీకు తెలియదా? మోసపోకుడు. అవినీతి పరులును, విగ్రహారాధకులును, వ్యభిచారులును, నపుంసకులును, స్వలింగ వ్యామోహ వక్రబుద్ధులును, దొంగలును, దురాశాపరులును, త్రాగుబోతులును, పరనిందాపరులును, దోచుకొనువారును దేవుని రాజ్యమునకు వారసులు కారు" (1 కొరింతీ 6,9-10).

2. "దేవుని యెదుట మన పాపములను ఒప్పుకొనినచో, ఆయన మన పాపములను క్షమించి, మన అవినీతి నుండి మనలను శుద్ధిచేసి, నీతిని చేకూర్చును; ఏలయన ఆయన విశ్వసనీయుడు, నీతిమంతుడు"
(1 యోహాను 1, 9).

3. "మానవులందరు పాపము చేసి, దేవుని మహిమను పొందలేకపోయిరి. యేసు క్రీస్తునందలి విమోచన ద్వారా వారు ఆయన ఉచితానుగ్రహముచే నీతి మంతులుగా చేయబడిరి" (రోమీ 3,23-24).

4. "అయినచో నేమి? ధర్మశాస్త్రమునకు కాక దేవుని కృపావరమునకు లోనైనవారము అగుటచే పాపము చేయుదమా? ఎన్నటికి కాదు!" (రోమీ 6,15).

5. "నీ వాక్యమునుబట్టి నన్ను పడిపోనీకుండ కాపాడుము. నేను చెడుకు లొంగిపోకుండునట్లు చేయుము" (కీర్తన 119,133).

6. "విశ్వాసరహితులారా! ఐహికమును ప్రియముగ నెంచువాడు దేవునకు విరోధియని మీకు తెలియదా?

ఐహిక మైత్రిని సంపాదింపనెంచువాడు దేవునితో విరోధము తెచ్చి పెట్టుకొనుచున్నాడు" (యాకోబు 4,4).

7. "నీ సోదరుడు నీకు విరుద్ధముగ తప్పిదము చేసిన యెడల నీవు పోయి అతనికి తన దోషములను ఒంటరిగా బుద్ధి చెప్పుము. నీ మాటలు అతడు ఆలకించిన యెడల వానిని నీవు సంపాదించుకొనిన వాడవగుదువు" (మత్తయి 18,15).

8. "సత్యవర్తనుడు భద్రముగా బ్రతుకును. కాని కుటిలవర్తనుడు విరోధికి దొరికిపోవును" (సామెతలు 10,9).

9. "నీ కంటిలోని దూలమును గమనింపక, నీ సహోదరుని కంటిలోని నలుసును వ్రేలెత్తి చూపెదవేల?" (మత్తయి 7,3).

10. "సజ్జనుడు తన సత్కోశము నుండి సద్వసువులను తెచ్చును. దుర్జనుడు తన దుష్కోశము నుండి దుర్వస్తువులను తెచ్చును. ఏలయన, హృదయ పరిపూర్ణత నుండి నోటి మాట వెలువడును" (లూకా 6,45).

11. "అన్నిటికంటె ముఖ్యముగ ఒకరి యెడల ఒకరు ఎక్కువగ ప్రేమకలవారై ఉండుడు. ఏలయన, ప్రేమ పెక్కు పాపములను కప్పివేయును" (1పేతురు 4,8).

12. "ఆయనతో మనకు సాహచర్యము ఉన్నదని చెప్పుకొనుచు, మనము చీకటి యందు నడిచిన యెడల మనము అబద్ధమాడుచు, సత్యమును అవలంబింప కున్నాము" (1యోహాను 1,6).


13. "చీకటికి సంబంధిచిన నిష్ప్రయోజనములగు పనులు చేయు వారితో ఎట్టి సంబంధమును కలిగి ఉండరాదు. అంతేకాక వారిని కూడ వెలుగులోనికి తెండు. వారు రహస్యముగ చేయు పనులను గూర్చి మాట్లాడుటకు కూడ చాల సిగ్గు కలుగుచున్నది" (ఎఫెసీ 5,11-12).

14. "సోదరులారా! ఒకడు ఏ తప్పిదములోనైనను చిక్కుకొనినయెడల, మీలో ఆధ్యాత్మిక శక్తి కలవారు వానిని సరిదిద్దవలెను. కాని ఆ పనిని సాత్వికమైన మనస్సుతో చేయవలెను. అంతేకాక, నీవును శోధింప బడకుండునట్లు నిన్ను గూర్చి జాగ్రత్తపడుము" (గలతీ 6,1).

15. "మానవుని మాలిన్యపరచునది వాని అంతరంగము నుండి వెలువడునదియే. ఏలయన, హృదయము నుండి దురాలోచనలు, వేశ్యాసంగమము, దొంగతనము, నరహత్య, వ్యభిచారము, దురాశ, దౌష్ట్యము, మోసము, కామము, మాత్సర్యము, దూషణము, అహంభావము, అవివేకము వెలువడును. ఇట్టి చెడుగులు అన్నియు మానవుని అంతరంగమునుండియే వెలువడి అతనిని మలిన పరచును" అని పలికెను (మార్కు 7,20-23).

16. "మనము పాపమునకు మరణించి నీతికి జీవించునట్లుగ, ఆయన మన పాపములను తనపై ఉంచుకొని సిలువ మ్రానిపై మోసెను. ఆయన పొందిన గాయములచే మీరు స్వస్థత నొందితిరి" (1పేతురు 2,24).

17. "దేవుని దరికి చేరుకొనుడు. అప్పుడు ఆయన మీకు దగ్గర వాడగును. పాపాత్ములారా! మీ చేతులు శుభ్రము చేసికొనుడు. ద్విమనస్కులారా! హృదయములను శుద్ధి యొనర్చుకొనుడు" (యాకోబు 4,8).




# నన్నేల చేయి విడిచితివి? (4వ మాట)

**(గత సంచిక తరువాయి భాగం)**

ఎప్పుడైతే పాపం వల్ల మనిషికి, దేవునికి ఏర్పడిన ఆధ్యాత్మిక ఎడబాటే అంటే ఆధ్యాత్మిక మరణం, దాంతో పాటే భావోద్రేక మరణం, సామాజిక మరణం, పర్యావరణ సంబంధమైన మరణం అలాగే శారీరక మరణం సంభవించింది. శారీరక మరణం అంటే నేను నా శరీరము నుండి వేరు కావడమే. అందుకే "భౌతిక కాయం" అంటారు. ఒక్కొక్కసారి వార్తా పత్రికలలో "ఆయన భౌతిక కాయానికి ప్రభుత్వ లాంచనాతో శ్రద్ధాంజలి ఘటించారు". ఇలాంటి వార్తాలు చదువుతుంటాం. ఎప్పుడైతే పాపమంతా సిలువలో ఆయనపై పడిందో దేవుడు తన ముఖం త్రిప్పుకున్నాడు. ఎందుకంటే దేవుడు యేసు ప్రభువును చూడడం లేదు. దేవుడు నా పాపాన్నే చూస్తున్నాడు. 2వ కొరింథీ 7వ అధ్యాయంలో "పాప మెరుగని ఆయన నా కోసం పాపంగా చేయబడ్డాడు" అని రాయబడింది. ఒక పాపపు ముద్దగా సిలువలో వ్రేలాడబడ్డాడు. అందుకనే యెషయా ప్రవక్త 53వ అధ్యాయంలో "మన పాపాలు, మన అతిక్రమాలు ఆయనను నలుగగొట్టాయి" అని చెప్పాడు. పాపమెంత క్రూరమైనదంటే అది మనల్ని వేరు చేస్తుంది. ఈ రోజు మానవ ప్రపంచానికి వచ్చిన ప్రతీ వైరానికి బీజం ఆ ఏదేను వనంలోనే పడింది. ఈ రోజు మానవులలో వచ్చే ప్రతీ అపార్థానికి, పొరపొచ్చలకు కారణం దేవునితో మనకు సంబంధం సరిగా లేకపోవడమే. మనల్ని దేవునితో కల్పడం వల్ల మనకే చాల లాభం. ఎప్పుడైతే సిలువ ద్వారా మనం దేవునితో కలుస్తామో, అప్పుడు మన అంతరాలు తొలగిపోవడమే కాకుండా మానవ సంబంధాలన్నీ ప్రశాంతంగా సాగిపోతాయి.

మనల్ని దేవునితో, మనల్ని మళ్ళీ కలుపడానికి మన పాపభారాన్ని మోస్తూ మౌనంగా ఆ సిలువపై బాధను అనుభవించాడు. 'నా దేవా నన్నేలా చేయి విడిచితివి' తండ్రి దేవునితో ఎడబాటును తట్టుకో లేక ఆయన పలికిన పలుకే నా దేవా. ఆ మాటలోని మర్మం అదే! యేసు క్రీస్తు మన కోసం ఆ సిలువ మరణం అనుభవించకున్నచో మనకు ఆ దేవునితో సంబంధం ఉండేది కాదు. ఒక రకంగా చెప్పాలంటే మనం దేవునితో సంబంధం ఏర్పచుకోవడానికి ఆయన సాక్షాత్తు దేవుని కుమారుడై ఉండి మన పాపాల కోసం సిలువలో నలగగొట్టబడ్డాడు. ఎంతటి త్యాగం! ఆ త్యాగాన్ని మనం ఊహించలేము. ఆ మాటను మనం ఇంకా చూస్తే దేవుని పరిశుద్ధత యొక్క పరాకాష్ట కనబడుతుంది. పాపం యేసు ప్రభుది కాదు, నీది నాది పాపం, ఆయన మీద పడింది. కాని దేవుని పరిశుద్ధత దాన్ని చూడలేక పోయింది. అందుకే ఆయన ముఖం త్రిప్పుకున్నాడు. దేవుని పరిశుద్ధత ఎంత కచ్చితమైనదంటే తన కుమారున్ని అయినా శిక్షించకుండా విడిచిపెట్టదు. అందుకే సిలువను పరిశుద్ధతకు పరాకాష్టగా చూడాలి. కేవలం అది క్షమాబిక్షకు చిహ్నం మాత్రమే కాదు. పాపం ఎంత నీచమైనదంటే, ఎంత మూల్యం చెల్లించవలసి వస్తుందంటే అది నా దేవున్ని ప్రాణాన్నే తీసేసింది. అందుకే పాపం చాల ఖరీదైనది. మనం చెల్లించవలసిన మూల్యం చాల గొప్పది. దయచేసి అర్థం చేసుకోండి. ఒక రకంగా చెప్పాలంటే మనల్ని మళ్లీకనడానికి, తన బిడ్డలుగా చేసుకోడానికి ఆయన తన ప్రాణాన్నే బలిపెట్టడానికి, దేవునితో ఎడబాటుకు కూడ సిద్ధపడ్డాడంటే ఆయన ఎంతగా మనల్ని ప్రేమించాడు. ఎంత గొప్ప ప్రేమ. దేవుడు సృష్టికర్త అయి ఉండి, సృష్టిగా మారిపోవడానికి సిద్ధపడ్డాడు. అంతేకాదు ఈ మానవత్వాన్ని తనతోనే ఉంచుకున్నాడు. తనతో పాటే తీసుకువెళ్ళాడు, మళ్ళీ మనుష్యకుమారుడిగా వస్తారు. "ఆయన నిన్ను విడవను, యెడబాయను" అన్నాడు. కాని ఆయన్ని మనం విడవకుండా చూసుకుంటే చాలు. దేవుడు మనందరిని దీవించును గాక! ఆమెన్.

లూర్థుస్వామి,
బెల్లంపల్లి

**డిసెంబర్ నెల**

**శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు**

మొదటి బహుమతి

**ఆర్, అనిత, ఆదిలాబాద్**

రెండవ బహుమతి

**కె. తార, ఇంద్రవెల్లి**

మూడవ బహుమతి

**ఓ. నేహా, రాంపూర్**

**బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి**

**డిసెంబర్ నెల**

**ఇంద్రధనుస్సు విజేతలు**

మొదటి బహుమతి

**కె. దీక్షిత, మంచిర్యాల**


రెండవ బహుమతి

**ఓ. ప్రణీత, రాంపూర్**

మూడవ బహుమతి

**హర్షిత, మంచిర్యాల**

**బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి**




# పునీత స్మిర్నాపాలికార్పు

## (బిషప్, వేదసాక్షి, అపోస్తోలిక పితరుడు, క్రీ॥శ॥ 59-155

క్రైస్తవమత తొలి సంవత్సరాలలోని వ్యక్తి ఈ పాలికార్పు. సత్యాన్వేషి. కాని క్రైస్తవ విశ్వాసం తెలీదు. అపోస్తులుడును సువార్తీకుడైన పునీత యోహాను (జాన్) గారు స్మిర్నా ప్రాంతంలో క్రీస్తు సందేశాన్ని ప్రచారం చేశారు. వారి యొక్క సద్బోధలు లేఖనాలు వీరిని బాగా ఆకర్షించాయి. వారి యొక్క గంభీరభావాలు తర్కవితర్క పరిశీలనా ప్రవృత్తి వీరికి బహుగానచ్చాయి. అందువల్ల క్రైస్తవ విశ్వాస పరిధిలోకి ప్రవేశించారు. జ్ఞానస్నానం పొంది తానునూ యేసు బోధనల సారాంశం విన్పించటం మొదలెట్టారు. వీరు పునీత అంతియోకు ఇన్యాసి వారికి మిత్రులవడం కూడ ఒక విశేషం. ఆ రోజుల్లో యూదప్రజలు తమ సనాతన ధర్మాన్ని విడిచి క్రైస్తవాన్ని అనుసరించేవారిని మతద్రోహులని ముద్రవేసి నానా హింసలకు గురి చేసేవారు. అందువల్ల బీదసాదలైన క్రైస్తవ భక్తులు ఆ దినాల్లో కటిక దారిద్రాన్ని చవిచూశారు. అట్టి గడ్డురోజుల్లో పండు ముదుసలి ప్రాయంలోనున్న పునీత యోహాను భక్తుడైన పొలికార్పును రప్పించుకొని ప్రత్యేక ఉపదేశం చేసి వారిని క్రైస్తవ మందకాపరిగా నియమిస్తున్నట్లు తెల్పారు. మరియు 'స్మిర్నా' అనే పట్టణానికి పీఠాధిపతిగా తన బాధ్యతలను క్రీస్తు పేరట భక్తితో నిర్వర్తిస్తున్నారు. అయితే క్రైస్తవ మతం విస్తరణను సహింపని యూదులు వృద్ధుడైన పునీత యోహానును బెదిరించి 'పాట్మోస్' నగరం నుండి వెళ్లగొట్టారు ఇందుకు దొమితియను చక్రవర్తి ఆమోదం కూడ ఉంది. అప్పటికి అనగా క్రీ॥శ॥ 155 నాటికి పొలికార్పుకు 94 ఏండ్లు. అయినా సువార్తా ప్రచారం విరివిగా చేస్తూనే ఉన్నారు.

శ్రీసభ ద్వితీయ శతాబ్దంలో పాస్కాపండుగ ఏ రోజున జరుపుకోవాలనే మీ మాంస ఉండేది. ఈ సమస్యను పరిష్కరించుకోవాలని పొలికార్పు తాను వయోవృద్ధులైయుండియు రోము నగరంలో ఉన్న పునీత సేటస్ పోపు గారితో సంభాషించేందుకు పయనమై వెళ్లారు. సమస్య ఒకకొలిక్కి రాలేదు. ఇంతలో తూర్పు శ్రీసభలో నిసాన్ నెల 14వ రోజున (మార్చి 15 నుండి ఏప్రిల్ 15వ తేదీ) అంటే ప్రభువైన యేసు మరణాన్ని గెలిచి సమాధి నుండి తిరిగి లేచిన పవిత్ర దినాన్ని పాస్కోత్సవం జరుపుకోవాలని సమావేశంలో నిశ్చయించుకున్నారు. పోపు గారును అందుకు అనుమతినిచ్చియున్నారు.

అటుపిమ్మట పీఠాధిపతి పొలికార్పు గారు తిరిగి తన పీఠం స్థావరమైన స్మిర్నా పట్టణానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడ వేదహింసలు మొదలయ్యాయి. కొందరు భక్తుల ఒత్తిడి మేరకు పొలికార్పు గారు పట్టణ పొలిమేరలకు తరలివెళ్లి తల దాచుకున్నారు. తినితినక తన పీఠంలోని క్రైస్తవుల క్షేమంకై వేదహింసకు

పాల్పడేవారిని క్షమింపమనియు వారికి పరివర్తన హృదయము నిమ్మనియు దేవుని ప్రార్థిస్తూ ఉన్నారు. అయితే వీరి ఆచూకీ తెలిసిన ఒక వ్యక్తిని యూదులు నరకయాతన పెట్టి సమాధానం రాబట్టుకున్నారు. ఆ ప్రకారం వెళ్లి పొలికార్పు గారిని బంధించి తెచ్చి న్యాయాధికారికి అప్పగించారు. అతడు పొలికార్పును తేరిపారజూచి క్రైస్తవ విశ్వాసాన్ని విడనాడమని, క్రీస్తును ద్వేషించి దూషించమని ఆజ్ఞ ఇచ్చాడు. అందుకు పొలికార్పు గారు "ఆ ప్రభువును తొంభై ఆరేళ్లు భక్తితో సేవించాను. నేను ఎప్పుడూ ఏ సమయంలోను అపజయం పొందలేదు. నారాజు, నారక్షకుడైన ఆ ప్రభువును నేనెలా విడనాడగలను? ఏమని దూషించగలను?" అని బిగ్గరగా గంభీర స్వరంతో పలికారు.

అందుకు నిలువెల్ల కంపరమెత్తిన న్యాయాధికారి సహనం కోల్పోయి పొలుకార్పు గారిని నగర స్టేడియంలో అందరికి కనబడేలా మండుచున్న అగ్నిగుండంలో సజీవంగా పడవేసి క్రూరంగా కాల్చి చంపమని ఆదేశించాడు. వెంటనే పొలికార్పు గారు తాను గాఢంగా నమ్మిన త్రిత్వేక దేవుని కీర్తిస్తూ ప్రార్థించడం ప్రారంభించారు. భటులు వారి పెడరెక్కలు వెనుకకు మడచి కట్టివేశారు. వారు తమ కడపటిదీన ప్రార్థనను ముగించి 'ఆమెన్' అనే వరకు ఓపికతో ఉండిన భటులు ప్రార్థన ముగిసిన వెన్వెంటనే పొలికార్పు గారిని అగ్నిగుండంలోకి నెట్టివేశారు. పెద్ద పెద్ద మంటలు ఎగసిపడుతున్నాయి. కాని ఆశ్చర్యకరంగా అవి పొలికార్పు గారి ఒంటిని అంటజాలకున్నాయి. భీతిల్లిన క్రూరభటులు తెప్పరిల్లుకుని ఆ భక్తునిపై బలమైన కత్తివేటుతో తలనరికి కడతేర్చారు.

సుస్థిరమైన భక్తితో క్రీస్తు విశ్వాసం కోసం పొలికార్పు గారు క్రీ॥శ॥ 155లో తమ నిండు ప్రాణాలర్పించారు. అన్యాయంగా ఏ పాపం ఎరుగని పీఠాధిపతిని గొర్రెపిల్లలా తెగనరికి వేశారు. వీరి బలమైన వేదసాక్షి మరణోదంతం గూర్చి విశ్వాస జనులు ఒక కరపత్రం ముద్రింపజేసి శ్రీసభ ప్రజలందరికి తెలిసేలా ప్రచారం చేయడంతో వీరి అపార క్రీస్తు భక్తి ప్రపంచానికి తేటతెల్లమైంది. శ్రీసభలో కదలిక వచ్చింది. నూతనోత్సాహం పెల్లుబికింది.

ఈ విధంగా ప్రభువు కోసం ప్రాణాలర్పించిన ప్రతిభక్తుని ప్రత్యేక విధంగా గౌరవించాలని, వారి అవశేషాల్ని పవిత్రంగా భావించి భద్రపరచాలని స్మారక చిహ్నాలతో వారిని హత సాక్షులుగా గుర్తించాలని శ్రీసభాధిపత్యం వారు ఆజ్ఞనిచ్చారు. పునీత పొలికార్పు గారి మధ్యవర్తిత్వమున వేడుకొనుట ద్వారా అద్భుత విధముగా చెవిపోటు, చెవిసంబంధ వ్యాధులు స్వస్థపరచబడుతున్నాయని భక్తులు నమ్ముతున్నారు.

**ధ్యానాశ్యం**

"త్యాగాన్ని, ధర్మగుణాన్ని అలవరచుకున్నవాళ్లు పాపాన్ని దరిచేరనీయరు" (పునీత పొలికార్పు)

**నా దేవుడవైన ప్రభూ!**
**నీవు నన్ను ఆదుకొనుము.**
**నీవు కృపామయుడవు గాన**
**నన్ను రక్షింపుము**
**(కీర్తన 109, 26)**

# ఆదిలాబాద్ మేత్రాసన రజత జూబిలీ ప్రార్థన

మా ప్రభువైన దేవా! ఆదిలాబాద్ మేత్రాసన రజతోత్సవ సందర్భంలో మేము మీకు వందనములు అర్పిస్తున్నాము. గత ఇరవై నాలుగు సంవత్సరాలుగా మా మేత్రాసనానికి కాపరిగా ఉండి మీ అపారమైన కృపాకనికరములతో మమ్ము నడిపించినందుకుగాను మీకు స్తోత్రములు. రాబోయే కాలంలో కూడా మా మేత్రాసనాన్ని మీ చిత్తానుసారంగా, మీ మార్గములో నడిపించుమని మిమ్ము ప్రార్థిస్తున్నాము. మేత్రాసన అభివృద్ధి కొరకు శ్రమ పడిన వారందరిని, మాకు సహాయం చేసిన దాతలను దీవించండి. మా మేత్రాసనములో సేవలందించి స్వర్గీయులైన గురువులను, అమ్మగార్లను, ఉపదేశులను స్మరించుకుని ప్రార్థిస్తున్నాము.

ఈ రజతోత్సవ సందర్భంలో ఆదిలాబాద్ మేత్రాసనాన్ని ప్రత్యేకంగా మీకు సమర్పించి ప్రార్థిస్తున్నాము. మమ్ములందరిని పవిత్ర పరచి, నూతన అభిషేకముతో నింపండి. పీఠాధిపతులను, గురువులను, అమ్మగార్లను, విశ్వాసులను ఆధ్యాత్మికంగా నూతన పరచండి. పేదరికంతో, రోగాలతో, కష్టాలతో బాధపడుతున్న కుటుంబాలను దీవించండి. మా సువార్త ప్రచార కార్యక్రమాలను, విద్యా వైద్య సేవలను, సాంఘిక క్షేమ కార్యక్రమాలను ఆశీర్వదించండి. మా ప్రయత్నాల ద్వారా "మీరే యథార్ధ పితయైన దేవుడనియు, మీ కుమారుడైన యేసు క్రీస్తును మీరు ఈ లోకమునకు పంపితిరనియు ఈ ప్రాంత ప్రజలందరూ తెలిసికొందురు గాక!" "నేనే మార్గమును సత్యమును జీవమును" అని పలికిన యేసు ప్రభువా! మీ రక్షణ మార్గంలోకి ఈ ప్రాంత ప్రజలందరినీ నడిపించండి. దారి తప్పిన వారిని తిరిగి మీ మందలోనికి చేర్చండి. ఈ ప్రాంతమందంతట మీ పవిత్ర నామము స్తుతింపబడును గాక. పవిత్రాత్మ దేవా! మీ వరదాన ఫలములతో మమ్ము అభిషేకించండి. మా జీవిత సాక్ష్యం ద్వారా ఆదిలాబాద్ మేత్రాసనములో త్రిత్వైక దేవునికి మహిమ కలుగును గాక! పరిశుద్ధ మరియమ్మా, పునీత జోజప్ప గారా, మా మేత్రాసన పాలక పునీతుడైన పునీత చావర కురియాకోసు గారా, మా కొరకు ప్రార్థించండి.

**1. పరలోక జపము 1. మంగళవార్త జపము 1. త్రిత్వస్తోత్రము**

# JEEVASWARAM CONSOLATION PRIZES

1. OJARAPU KAMALA, RAMPUR
2. DARSHANALA NAVEEN, RAMPUR
3. E. SREELATHA, RAMPUR
4. D. SUVARTHA, RAMPUR
5. DARSHANALA NEHA, RAMPUR
6. E. AKSHAYA, RAMPUR
7. E. ANIL KUMAR, RAMPUR
8. ANGUR LAVANYA, RAMPUR
9. E. RANI, RAMPUR
10. E. SANGEETHA, RAMPUR
11. A. MANJULA, RAMPUR
12. SR. MARGARET MSMI, ASIFABAD
13. L. PRAVALIKA, BELLAMPALLI
14. G. SUNANDA, BELLAMPALLI
15. G. RAVI, BELLAMPALLI
16. L. NEELU, BELLAMPALLI
17. G. SWAROOPA RANI, BELLAMPALLI
18. P. L MARAIAH, BELLAMPALLI
19. P. THOMAS, BELLAMPALLI
20. P. SULOCHANA, BELLAMPALLI
21. PUSHPA, BELLAMPALLI
22. P. MANISHA, BELLAMPALLI
23. P. JOHN, BELLAMPALLI
24. R. MICHAEL, BELLAMPALLI
25. CH. SHILAJA, BELLAMPALLI
26. FELIPHS SARITHA, BELLAMPALLI
27. D. SWAROOPA, BELLAMPALLI
28. D. RAJAMANI, BELLAMPALLI
29. CH. NIRMAL JYOTHI, BELLAMPALLI
30. M. RAJEENAA MERRY, BELLAMPALLI
31. SR. JISHA SSS, BELLAMPALLI
32. ST JAINY SSS, BELLAMPALLI
33. SR. DEEPTHI SSS, BELLAMPALLI
34. HARIYATH VINCENT, BELLAMPALLI
35. CH. BALASWAMY, BELLAMPALLI
36. D. NIRMALA, BELLAMPALLI
37. D. VISHWANATH, BELLAMPALLI
38. D. CHANDHRA SHAKER, BELLAMPALLI
39. SR. CLARE, MANCHERIAL
40. E. MERRY, MANCHERIAL
41. M. ROHITH, MANCHERIAL
42. T. ROJAMMA, MANCHERIAL
43. M. NIHARIKA, MANCHERIAL
44. M. ANVESH, MANCHERIAL
45. A. SHAILAJA, MANCHERIAL
46. M. VINEET, MANCHERIAL
47. M. SHANTHA KUMARI, MANCHERIAL
48. D. RUTH BKGT
49. G. JOSMI BKGT
50. M. JOSHUS(BKGT)
51. K. KALYAN, INDHRAVELLI
52. R. SEEMON, INDHRAVELLI
53. K. NAYAN, INDHRAVELLI
54. K. SURESH, INDHRAVELLI
55. R. JAIPAUL, INDHRAVELLI
56. S. CHANDU, INDHRAVELLI
57. K. THARA, INDHRAVELLI
58. K. MEGHANA, INDHRAVELLI
59. S. USHA, INDHRAVELLI
60. SR. LIME CMC, BHEEMARAM
61. D. ANNIE RASHMI, BHEEMARAM
62. S. SRUJANA, BHEEMARAM
63. D. DEVADAS, BHEEMARAM
64. SR. DOMINIC CMC, BHEEMARAM
65. A RAJITHA, BHEEMARAM
66. J. VANDANA, BHEEMARAM
67. SR LAVANYA CMC, BHEEMARAM
68. CH MEENAKSHI, BHEEMARAM
69. K .NARESH, BHEEMARAM
70. SR. ANJANA CMC, CHENNUR
71. SR. ROSELIT CMC, CHENNUR
72. G. KIRAN KUMAR, MANDAMARRI
73. TH FATHIMA, MANDAMARRI




(గత సంచిక తరువాయి భాగం)

**7.8 మెస్సయాను గూర్చిన ప్రశ్న 12:35-37**

ఇంతవరకు యేసు ప్రత్యర్థులు, ఇతరులు ఆయనను ప్రశ్నలను వేస్తూ వచ్చారు. కాని ఇపుడాయనే వారిని ప్రశ్నిస్తున్నాడు. "క్రీస్తు దావీదు కుమారుడని ఎలా చెప్పగలుగుతున్నారు!" దావీదు ఆయనను 'నా ప్రభువని' పలుకుతున్నాడు కదా! (కీర్తన 110,1). దీని ద్వారా మనం అర్థం చేసుకోవలసినదేమనగా క్రీస్తు (మెస్సయా) దావీదు వంశంలో జన్మించినను (2 సాము 7,12-16) ఆయన దేవుని కుమారుడు. అందువలననే దావీదు కూడా 'మెస్సయాను' 'తన ప్రభువు' అని సంభోదించాడు. కావున మనం నజరేయుడైన యేసును, దావీదు వంశజుడుగ మాత్రమేగాక, దేవుని కుమారునిగా గుర్తించాలి. ఆ దేవుని కుమారునికి మన జీవితములను అంకింతం చేసుకోవాలి.

**7.9 ధర్మశాస్త్ర బోధకులను గూర్చి హెచ్చరిక 12:38-40**

ధర్మశాస్త్ర బోధకుల గురించి యేసు హెచ్చరిస్తున్నాడు. ఎందువలనంటే వారు భక్తిపరులుగా కన్పించినను వారి యందు న్యాయం లేదు. వారు వితంతువుల ఇండ్లను దోచుకొందురు. ఇది దేవుని ఆజ్ఞకు వ్యతిరేకం (నిర్గమ 22,2). ఈ ధర్మశాస్త్ర బోధకులలో అహంకారం, గర్వం, డంబం, మోసకారితనం, పేరాశ ఉన్నాయి. అందువలననే యేసు వారిని గూర్చి జాగురూకత వహించమని హెచ్చరిస్తున్నాడు.

మతం ముసుగులో భక్తి చాటున మోసపూరిత జీవితమును జీవించువారు కఠినమైన శిక్షకు గురికాగలరని తెలిపాడు.

**7.10 విధవరాలి కానుక 12:41-44**

విధవరాండ్రను దోచుకొను వంచనకారులైన ధర్మశాస్త్ర బోధకులకు భిన్నంగా యేసు ఒక పేద విధవరాలి కానుకను ప్రస్తుతించారు. అది చాలా స్వల్పమైన కానుకైన కూడా చాలా విలువైనదన్నారు. తనను పోషించు భర్త లేకపోయినను, స్వల్పమైనను తనకున్నదంతయు ఆమె కానుకగా సమర్పించినది. ఇది ఆమె దేవునిపై పూర్తిగా ఆధారపడిందన్న దానికి సూచనగా ఉంది. ఆ విధవరాలి విశ్వాసానికి మాతృకగా ఉన్నది. అందువలన తనకున్నదంతయు దేవునికి సమర్పించినది. అందువలననే విధవరాలి కానుక యేసు తనను పూర్తిగ సమర్పించుకోవటమును సూచిస్తుంది. ఇది దేవునికి పరిపూర్ణమైన సమర్పణను తెలియజేస్తుంది. ఇంతకంటె మిన్నయైన శిష్యలక్షణం లేదు. ఇక దీనితో యేసు దేవాలయంలో బోధ ముగిస్తున్నాడు.

**7.11 దేవాలయ పతనం - ప్రభు ప్రవచనం 13:1-4**

శిష్యులు దేవాలయమును మెచ్చుకుంటే యేసు దేవాలయ పతనమును ప్రవచించాడు. ప్రభువు ప్రవచించినట్లుగానే క్రీ॥శ. 70లో రోమీయులు యెరూషలేము, దేవాలయమును నాశనం చేశారు. అయితే దేవాలయ పతనం లోకాంత్యమునకు ఎలా సూచకంగా ఉన్నది? ఈ 13వ అధ్యాయంలో మార్కు ప్రత్యేకమైన భాషా శైలిని ఉపయోగిస్తున్నాడు. యేసు లోకాంత్యము సూచనలకు సంబంధించిన వివరణ మొదటి శతాబ్దంలోని 'దర్శన' (apocalyptic) భాషాశైలికి సంబంధించినది. భయస్తులైన ప్రజలలో ఆశను, ధైర్యమును కలిగించుటకు ఈ విధమైన దర్శన విభాగములు రాయబడినవి. లోకాంత్యమున సంభవించు కీడులు ఉపద్రవముల నుండి దేవుడు తన విశ్వాసపాత్రులను రక్షించునని ఈ దర్శన విభాగములు తెలియజేయును. పాతనిబంధన గ్రంథంలో ఇటువంటి 'దర్శన' విభాగాలు గమనించగలం. పరాయిపాలన నుండి విముక్తి చేయు మెస్సయా రాకకోసమై ఎదురుచూస్తూ ఈ 'దర్శన' భాగములు రాయబడ్డాయి. క్రీ.శ. 150లో రాయబడిన దానియేలు గ్రంథంలో 7 నుండి 12 అధ్యాయాల్లో, మనుష్యకుమారుని ఆగమానాన్ని ఈ 'దర్శన' భాషా శైలిలోనే రాయబడినవి. నూతన నిబంధనంలో మత్తయి 24-25 అధ్యాయాలు, లూకా 21వ అధ్యాయం, 1తెస్స 4-5 అధ్యాయాలు ఈ 'దర్శన' భాగములో వర్ణించబడిన సూచనల గురుతల అర్థమును గ్రహించుటకు మనం ప్రయత్నించాలే కాని, ప్రతి అక్షరంలో అర్థమును వెదకుటకు ప్రయత్నించకూడదు. మార్కు ఈ 13వ అధ్యాయంలో క్రీస్తు రాకకోసం వేచియున్న క్రైస్తవ సంఘం ఆశను, నిరీక్షణను వివరించాడు. క్రీస్తు పునరుత్థానము, ఆయన రెండవ రాకడ నడుమ మనం ఎలా ఎదురుచూడాలో వివరించాడు.

# శుభవచనం బైబిల్ క్విజ్

**అపోస్తలుల కార్యములు 15-28 అధ్యాయాలు**

పేరు ............................ఇంటి పేరు.........................విచారణ ..............................

## I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

ఫోన్ నెంబర్..................................

1) పిదప ............................................................................. సమాప్తమాయెను.

2) గ్రీకు దేశమునకు వచ్చి .................................................................... ఉండెను.

3) అందుకు పౌలు ఘనమైన ఫెస్తూ! నేను ..................... కాను నేను చెప్పుచున్న మాటలు..................

4) ......................................................................... నీవు భయపడవలదు.

5) ............................................................................ అనువాడు ఆ దీవిలో ప్రముఖుడు.

6) పౌలు వారిని చూచి దేవునికి .................................. చెల్లించి ................................ వహించెను.

7) యెషయా ప్రవక్త ద్వారా................................... మీ పూర్వులకు ఎంత చక్కగా చెప్పెనో ఆలకింపుడు.

8) నేను తిరిగి యెరూషలేమునకు వెళ్లి, దేవాలయములో ప్రార్థించు కొనుచుండగ ................................ .

9) కాని ఇప్పుడు ఎల్లెడల ప్రజలందరును ..................................... చెందవలెనని ఆజ్ఞాపించుచున్నాడు.

10) అందుకు వారు ........................... ఉన్నాడను విషయము మేము ......................... అని పలికిరి.

11) ప్రభువైన ............................ అనుగ్రహము వలన ......................... మనము విశ్వసింతుము.

12) పౌలు ఆ ప్రజలకు దేవుని వాక్కును ......................... అచట .................... మాసములు ఉండెను.

13) ప్రార్థనా మందిరమునకు అధికారియైన ................................, అతని కుటుంబములోని వారందరు ................................................................... విశ్వసించెను.

14) పౌలు చెప్పిన ............................................ పునరుత్థానమును గురించి విన్నప్పుడు కొందరు అతనిని ............................................................. చేసిరి.

15) పౌలు ..................................................... సున్నము కొట్టిన గోడా! దేవుడు నిన్ను కొట్టును.

16) గౌరవనీయులగు ............................ రాష్ట్రాధిపతికి ....................... లీసియా అభివందనములు.

17) నీవు ప్రభువైన ................................................................... విశ్వాసముంచుము.

18) అదేమన: ............................................................ శ్రమలు అనుభవింపవలెను.

19) నేను నిన్ను ....................................., .............................................. నుండి కాపాడెదను.

20) ఏలయన, నీవు చూచిన దానిని, విన్న దానిని ............................ తెలియ జెప్పుటకు ఆయనకు నీవు ........................................ ఉందువు.

21) అప్పుడు పౌలు, సిలాసులు చెరసాలను విడిచి ................................................ యింటికి వెళ్లిరి.

22) అప్పుడు ఆ నగరపు అధికారులు ................................. తదితరులను జామీనుపై విడుదల చేసిరి.

23) వారు అది విని, ....................................................... పేరిట జ్ఞానస్నానము పొందిరి.

24) ఇప్పుడు ................................ ఆయన ................................. మిమ్ము అప్పగించుచున్నాను.


25) పిదప పౌలు వారిపై చేతులు ఉంచగా .............................................. వారిపై వేంచేసెను.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ ఫిబ్రవరి నెల 25వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: రోమీయులకు వ్రాసిన లేఖ 1-16 అధ్యాయాలు**

# ఇంద్రధనుస్సు

"జనులు గుంపులు గుంపులుగా కుంటివారిని, వికలాంగులను, గ్రుడ్డివారిని, మూగవారిని, రోగులను అనేకులను తీసికొనివచ్చి, ఆయన పాదసన్నిధికి చేర్చగా ఆయన వారిని స్వస్థపరచెను" (మత్తయి 15,30). ఈ చిత్రాన్ని రంగులమయం చేద్దాం.



పేరు:..................................వయస్సు........తరగతి........స్థలం.....................

**సూచన :**

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ ఫిబ్రవరి నెల 25 తేదీలోపు మాకు పంపించాలి.

# "పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"


ప్రియమైన చిన్న బిడ్డలారా,

దైవానుగ్రహం చేత యోసేపు మరియలు, యేసుని జననంతో తల్లిదండ్రులయ్యారు. దేవుని ప్రణాళిక ప్రకారం ఆదిలో ఆదాము, ఏవలో దేవుడు కోల్పోయిన తొలి కుటుంబ సహవాసాన్ని తన ఏకైక కుమారుడు మరియ గర్భాన జన్మించటంతో యోసేపు మరియలతో ఉన్న తన కుమారుడు యేసుని ద్వారా తిరుకుటుంబంలో భాగస్తుడయ్యాడు. ఈ తిరుకుటుంబంలో దేవుడు ఎంతో ఆనందిస్తున్నాడు. ఆ దేవుని ఆనందాన్ని సంతోషాన్ని లోతుగా మనం ధ్యానించుకుందాం.

సమాజం కుటుంబ వ్యవస్థ మీద ఆధారపడితే, కుటుంబం వివాహ వ్యవస్థపై ఆధారపడి ఉంది. ఆదిలో దేవుడు మానవుని స్త్రీ పురుషులుగా సృష్టించి, వారిని ఫలించమన్నాడు. సంతానవతులు కమ్మన్నాడు. ఆశీర్వదించాడు. దైవ సంకల్పితమైన ఈ స్త్రీ పురుష సంబంధం ఒకరికి ఒకరు తోడుగా, అండగా, సహాయకారులుగా ఏర్పరిచిన జీవనమే వివాహ వ్యవస్థ. వివాహ వ్యవస్థలో స్త్రీ పురుషులు ఫలించడం ద్వారా సంతానోత్పత్తి ద్వారా, తల్లిదండ్రులు అవుతున్నారు. ముగ్గురు కలిసి కుటుంబ బాంధవ్యాన్ని చెరిపింది. అనగా మొట్టమొదట స్త్రీ, పురుషులు దేవుని స్థానంలో నిలిచి మంచి, చెడుల నిర్ణయం చేయాలని ఆశపడ్డారు. దేవుని పోలికలో సృజింపబడిన మానవుడు, ఎప్పుడైతే దేవునితో గల తన ప్రేమ బాంధవ్యాన్ని చెరుపుకున్నాడో అప్పుడు మానవ బంధాలలో కూడా పతనం వచ్చింది. ఆది తల్లిదండ్రుల పాపఫలం, కయిను ఆబేలుల జీవితంలో మనకు కనిపిస్తుంది. తన స్వంత తమ్ముని హత్య చేయటానికి కూడా వెనుకాడలేదు. మానవ చరిత్రలో సీనాయి ఒప్పందం, ఒక గొప్ప మలుపు. దేవుడు ఆ ఒప్పందములో భాగంగా నాల్గవ ఆజ్ఞనిలా ఇచ్చాడు. మీ తల్లిదండ్రులను గౌరవింపుడు అట్లయిన మీ దేవుడైన యావే మీకు ప్రసాదించిన దేశములో చిరకాలం జీవింతురు అని అన్నారు (నిర్గమ 20,12). ఇదే బోధనను మనం సీరాపుత్రుడైన యేసు జ్ఞానగ్రంథంలో చూస్తున్నాం. తండ్రిని గౌరవించువాడు తన పాపములకు ప్రాయశ్చిత్తం చేసుకొన్నట్లే. తల్లిని సన్మానించువాడు నిధిని చేకొనినట్లే (సీరా 3:2-4). సర్వదా ఈ బోధన ఆచరణీయం.

దేవుడు దేవదూత ద్వారా యోసేపును నడిపించారు. దేవుడు తన చిత్తాన్ని నెరవేర్చాలని ఆశించే వారిని ఆచరించేవారిని నడిపిస్తారు. నజరేతుకు వెళ్లి నివాసమేర్పరచుకోమన్న దేవుని ఏ సదా యోసేపు పాటిస్తారు. మరియ యోసేపులు దేవుని పిలుపు పొందినప్పటి నుండి దేవుని మాటను పాటించినవారే, వారి బిడ్డ యేసు ప్రభువు కూడా వారితో నజరేతునకు తిరిగి వచ్చి తల్లిదండ్రులకు విధేయుడై ఉండెను (లూకా 2,51). కనుకనే ఈనాటి మనలను ఉద్దేశించి పునీత పౌలు కొలొస్సీయులకు వ్రాస్తూ బిడ్డలారా! మీరు మీ తల్లిదండ్రులకు అన్ని విషయములలో విధేయులగుడు ఇట్టిది క్రీస్తుకు ప్రీతిపాత్రము అని చెప్పుతున్నారు (కొలొస్సీ 3,21) అంటూ కుటుంబ బాధ్యతల్ని తెలియజేసారు.

తల్లిదండ్రులకు విధేయించి, తన పరలోక తండ్రి చిత్తానుసారం జీవించి, జ్ఞానంలోను ప్రాయంలోను వర్ధిల్లుచు, ప్రజల మన్ననలను చూరగొన్న మహోన్నతుడు క్రీస్తు ప్రభువు. పిల్లలూ మీరు ఇట్టి పుణ్యాలలో పెరుగుతూ ఉండాలి. కలసి ఉంటే కలదు సుఖము. ప్రేమతో ఐక్యమత్యంతో జీవించే కుటుంబాలు తిరుకుంబానికి నమూనాలు, ప్రతీకలు కలిసి ప్రార్థించే కుటుంబాలలో కలతలుండవు. కుటుంబములోని అందరు ఒకరినొకరు అర్థము చేసుకొని, సుఖ దు:ఖాలలో పాలుపంచుకొని, ఒకరికొరకు ఒకరు ప్రార్థిస్తూ జీవిస్తే అట్టి కుటుంబము ఒక దేవాలయములూ పరిణమిస్తుంది. అట్టి కుటుంబములో దేవుని సాన్నిధ్యానికి కొదువ ఉండదు.



# నిత్యజీవము పొందడానికి నేను ఏమి చేయ్యాలి

**ప్రియమైన యవ్వనస్తులారా,**

యేసు ప్రభువు ఒక దినమున ప్రయాణించే సమయంలో ఒక వ్యక్తి పరుగెత్తుకొనివచ్చి మోకరించి ఒక ప్రశ్నను అడుగుతున్నాడు. "సద్బోకుడా! నిత్య జీవమును పొందుటకు నేను ఏమి చేయవలెను" (మార్కు 10,17).

సాధారణంగా ఈ వ్యక్తిని గురించి మనము చదివినప్పుడు, ఈయన ఒక యువకుడు అదే విధంగా ధనికుడని మనము తెలుసుకుంటున్నాము. ఇక్కడ గమనించాల్సిన రెండు విషయాలు.

- మొదటిగా ఈ వ్యక్తి యవ్వనస్తుడు.
- రెండవదిగా ఈ వ్యక్తి ధనికుడు

యవ్వన ప్రాయంలో ఉండి, చాలా సంపద గల ఈ వ్యక్తికి వచ్చిన సందేహము మనలను చాలా ఆశ్చర్యపరుస్తుంది. ఆయనకు వచ్చిన సందేహం "నిత్య జీవము పొందడానికి నేను ఏమి చెయ్యాలి?" ప్రియ యవ్వనస్తులారా, సాధారణంగా యవ్వనస్తులకు వచ్చే ఆలోచనలు 'నేను ఎలాగా ఉద్యోగం సంపాదించాలి?' నేను ఏ విధంగా సమాజంలో గౌరవంగా బ్రతకాలి? నేను ఏ విధంగా డబ్బుని సంపాదించాలి? అనే ప్రశ్నలు నేటి యువకులకు సాధారణంగా వచ్చేవి. కానీ ఈయనకు వచ్చిన సందేహం నేను నిత్యజీవమును పొందడానికి ఏమి చెయ్యాలి. యవ్వన ప్రాయంలో ఉన్న ఈ వ్యక్తి, ధనము

సంపాదించుకొన్న ఈ వ్యక్తి బహుశ ఆనందం కోసం, సంతృప్తి కోసం, దేవుని శాంతి ఆయన జీవితంలో దొరకలేకుండా పోయాయని మనము అర్థం చేసుకోవచ్చు. యవ్వనస్తులమైన మనకు కూడ చాలా సార్లు సంతృప్తి, శాంతి, ఆనందం దూరమైన క్షణంలో మనము కూడ చూడాల్సింది దేవుని వైపు. ఈ యవ్వన ప్రాయంలో మనము సంతృప్తి పొందడమనేది జరగకపోవచ్చు. సంపాదించాలి అనే ఆతృతతో మనకు ఉన్నదానితో సంతృప్తి పొందలేక జీవిస్తాం. అశాంతికి లోనవుతాం. ఆనందాన్ని కోల్పోతాం. మన జీవితంలో ఒకవేళ డబ్బును సంపాదించి నప్పటికిని ఈ ఆనందం, సంతృప్తి, సంతోషాలు కరువైనప్పుడు మనము మోకరించాల్సింది ప్రభువు ముంగిట. ఇక ఆ యువకునికి వచ్చిన సందేహం నిత్యజీవం పొందాలంటే నేను ఏమి చెయ్యాలి. దాని ప్రభువు సమాధానం రెండు రకాలుగా ఉన్నాయి. మనం నిత్య జీవం పొందాలంటే చేయవలసిన కార్యాలు మొదటిగ, ఈ యవ్వన ప్రాయంలో దేవుని పూర్ణ హృదయముతో, పూర్ణ శక్తితో, పూర్ణ బలముతో, పూర్ణ మనస్సుతో ప్రేమించాలి.

**– రెండవదిగా, నీ సోదరుని నీ వలె ప్రేమించాలి.**

ఈ రెండు విషయాలె పది ఆజ్ఞలకు సమానంగా నిలుస్తాయి. కాబట్టి ఈ యవ్వన ప్రాయంలో మనము ఆలోచించాల్సింది పరలోకము గురించి, నిత్యజీవము గురించి అదే విధంగా నేను ఏ పనులు చేస్తే నిత్యజీవము పొందగలను అనే విషయము గురించి. సాధారణంగా సంపద కోసం, ధనం కోసం మనము ఆలోచించకుండ, పరలోక విషయాల పట్ల మననం చేయడం ప్రారంభించాలి. ఎందుకంటే ప్రభువు పలుకుతున్నాడు. ధనికుడు పరలోక రాజ్యమున ప్రవేశించడం చాలా కష్టం అని మార్కు 10,23. ఎందుకంటే ధనమును సంపాదించేవారు, లేదా సంపాదించిన వారు ప్రభువునైన ఆశ్రయము లేక జీవిస్తారు అనేది ముఖ్యమైన విషయము.

కావున ఈ యవ్వన కాలంలో మనము ముఖ్యముగ చేయవలసిన పని "మొదట ఆయన రాజ్యమును (పరలోక రాజ్యమును) నీతిని వెదకుడు. అప్పుడు అన్నియు మీకు అనుగ్రహించబడును" (మత్తయి 6,33) అని ప్రభువు పలుకుతున్నాడు. మనము దేవున్ని నిండు మనస్సుతో ప్రేమించినప్పుడు ఇతర విషయములు మన జీవితంలో దేవుడు సమకూరుస్తాడు అని విశ్వసించి, ప్రభువుని ఆశ్రయించి జీవిద్దాం. దేవుడు మనలను దీవించును గాక.

**నా దేవుడవైన ప్రభూ!**
**నీ నామము నిమిత్తము**
**నన్ను ఆదుకొనుము.**
**నీ స్థిరమైన కృప మంచిది**
**కనుక నన్ను కాపాడుము**
**(కీర్తన 109,21)**

# బైబిల్ దృశ్యమాలిక


తెల్లవారు జామున - కేమోష్ పూజారి
ఇదిగో కేమోష్ దేవుని దూత. ఇంకా కొద్ది క్షణాల్లో దేవుడే కనిపిస్తాడు.
నర బలిలో దేవుడు ఎవరిని కోరుతున్నాడు?
యాశ్ ... కేష్... ష్మిం క్రీమ్... బ్రీం యిబ్రీం.... హోక్రీం
దేవునికి ఇద్దరు యిశ్రాయేలీయులు కావాలంట
??


ఓర్పా, ఏమి జరిగింది?
కిల్యోను, మహలోను ఎక్కడ?
ఓ అత్తమ్మా!
అంతా అయి
పోయింది.
??
ఏంటి నువ్వనేది?
అసలు ఏమి
జరిగింది?
యీ ప్రొద్దున్నే వాళ్లను
బలి ఇచ్చారు
ఓ నా దేవా!
నా బిడ్డలారా!
అత్తమ్మా!

# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**అపోస్తలుల కార్యములు 1-14 అధ్యాయాలు**

1). పవిత్రాత్మ, శక్తిని (1,8)

2). నూట ఇరువది మంది (1,15)

3). దావీదు (2,34)

4). ప్రభోధము, మూడు వేల మంది (2,41)

5). హృదయ పరివర్తన, పాపములను (3,19)

6). నీతిమంతుడు, నరహంతకుడిని (3,14)

7). పేతురు, యోహానులు (4,13)

8). ఉత్సహపరచువాడు (4,36)

9). అననియా, సఫీర (5,1)

10). ప్రభుత్వపు (5,18)

11). అవమానములు, యోగ్యులమైతిమి (5,41)

12). సంఘస్థులు, అపోస్తలుల (6,6)

13). యోసేపుపై (7,9)

14). సొలోమోను (7,47)

15). యేసు క్రీస్తు (8,37)

16). బలము (9,19)

17). ముమ్మారు (10,16)

18). క్రైస్తవులు (11,26)

19). దేవుని వాక్యము (12,24)

20). మాంత్రికుడు (13,8)

21). అన్యులు, దేవుని వాక్కును (13,48)

22). అన్యులు, యూదులు (14,5)

23). ధ్యుపతి, హెర్మే (14,12)

24). పిసీదియా (14,24)

25). నిత్యజీవమునకు (13,48)

**వచ్చే నెల పాఠ్యాంశం: రోమీయులకు వ్రాసిన లేఖ 1-16 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/–

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/–

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/–

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల – 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com